మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘనస్వాగతం

## ఏపీలోని ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటన



డిప్యూటీ సీఎంకి ఘన స్వాగతం పలుకుతున్న ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మానవపాడు, జూన్ 7 ప్రభాతవార్త :** తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం ఉప ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన హైదరాబాద్ నుంచి కర్నూలుకు వెళ్లారు. పుల్లూరు టోల్ ప్లాజా వద్ద కాసేపు ఆగారు. అనంతరం ఉప ముఖ్యమంత్రికు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. ఏపీ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పాణ్యం నియోజకవర్గ పరిధిలోని పిన్నాపురంలో నిర్మాణ దశలో ఉన్న సోలార్ ప్రాజెక్టును సందర్శించేందుకు బయలుదేరి వెళ్లారు. రైతుల సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను మాజీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి పరిశీలించనున్నారు. ఉప ముఖ్యమంత్రి ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా అలంపూర్ సీఐ రవిబాబు ఆధ్వర్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.

### గోపాల్దిన్నె రిజర్వాయర్‌కు

## సాగునీరు విడుదల



జూరాల కాల్వ ద్వారా గోపాల్దిన్నె రిజర్వాయర్ పోస్తున్న సాగునీరు

**వీపనగండ్ల, జూన్7, ప్రభాతవార్త :** వీపనగండ్ల సమీపంలోని గోపాల్దిన్నె రిజర్వాయర్ కు జూరాల ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు అయితే ఈ రిజర్వాయర్‌లోని నీటిమట్టం పూర్తిగా డెడ్ స్టోరేజ్‌కు పడిపోవడం జరిగిందని అయితే జూరాల ఎగువ ప్రాంతం నుండి వర్షాలు కురుస్తున్నందువల్ల ఆ ప్రాజెక్టుకు నీళ్ల రావడం జరుగుతుందని వరద ప్రవాహం బాగా ఉంది అని దీని కారణంగానే ముందస్తుగా కాలువలకు సాగు నీరు విడుదల చేయడం జరిగిందని అధికారులు తెలిపారు అయితే గోపాల్దిన్నె రిజర్వాయర్ స్టోరేజీ 0.28 టీఎంసీలు నీరు చేరుకోవాల్సి ఉన్నది అయితే కాలువ బయటికి నీరు వెళ్లే స్టోరేజ్ మాత్రం 0.24 టీఎంసీల నీరు నిండుగా ఉంటే చాలు అయితే గోపాలదిన్నె రిజర్వాయర్ నుండి వీపనగండ్ల చిన్నంబావి ఆయకట్టు రైతులకు ఈ సాగునీరు విడుదల చేసి అందించడం జరుగుతుంది అయితే దాదాపు 20 వేల ఎకరాలకు పైగా సాగు కు వాడుకోవడం జరుగుతుందని తెలిపారు

### 11ఏళ్ల మోడీ ప్రభుత్వం

## సంకల్పంతో సాకారం

- సీనియర్ సిటిజన్‌లకు ఆయుష్మాన్ భారత్
- ప్రతి జిల్లా కేంద్రంలో ఎగ్జిబిషన్ల ఏర్పాటు ప్లాన్
- జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



కార్యక్రమంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

**వనపర్తి రూరల్, జూన్ 7 ప్రభాతవార్త:** సీనియర్ సిటిజన్‌లకు ఆయుష్మాన్ భారత్ యువజనలో నమోదు చేయించాలని జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజీ ఆచారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీకృష్ణ గార్డెన్స్‌లో 11సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం జిల్లా కార్యశాల జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తల్లోజి ఆచారి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని వికసిత్ భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని, ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో మోడీప్రభుత్వం 11ఏళ్ల పాలన పూర్తి చేసుకుంటుందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి బాటలో పయనిస్తోందని పేదలకు సంక్షేమ పథకాలు, వ్యవసాయానికి మద్దతు ధర, యువతకి ఉపాధి అవకాశాలు, మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చే ఎన్నో పథకాలు బీజేపీ పాలనలోనే సాధ్యమయ్యాయన్నారు. సీనియర్ సిటిజనులకు ఆయుష్మాన్ భారత్ యువజనలో నమోదు చేయించడం, ప్రతి జిల్లా కేంద్రంలో ఎగ్జిబిషన్ల ఏర్పాటు ప్లానల్, ప్యానల్ డిస్కషన్లు, సంపాదకీయం, బ్లాక్ దర్శన్ వీడియోలను విస్తృతంగా సోషల్ మీడియాలో వ్యాప్తి చేయడం, జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 17నుండి20వరకు అన్ని మండలకేంద్రాల్లో యోగాశిక్షణశిబిరాలు, జూన్ 21న ప్రతి మండలంలో ఒకరాజకీయేతర యోగా దినోత్సవం నిర్వహణ ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం ఇన్చార్జి రాజేందర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, రాష్ట్రకౌన్సిల్ మెంబర్ మున్నూరు రవీందర్, రాష్ట్ర సర్పంచులసంఘం మాజీఅధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వెంకటరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బి శ్రీశైలం, జిల్లా ప్రధానకార్యదర్శి అకాల రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే

## నాణ్యమైన బోధన

### విస్తృతంగా బడిబాట నిర్వహణ, డోర్ టూ డోర్ ప్రచారం



డోర్ టు డోర్ ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

**నర్వ, జూన్ 7 ప్రభాతవార్త :**నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలు, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను గుర్తించారు. తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం -మిగతా3లో..

### త్యాగానికి

# ప్రతీక బక్రీద్

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు





ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ,బక్రీద్ వేడుకల్లో ముస్లిం సోదరులు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జూన్ 7 ప్రభాతవార్త:** త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలనంతరం ముస్లిం సోదరులకు ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్యాగాన్ని క్షమను గుర్తు చేస్తూ, స్వార్థాన్ని త్యజించాలన్నదే, బక్రీద్ మనకు ఇచ్చే సందేశమని, శాంతి, సామరస్యాలతో సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. భారతీయులంతా ఒక్కటే అని పహల్గాం ఉగ్రదాడి అనంతరం ప్రపంచానికి చాటామని, మతాల పేరుతో దేశాన్ని విడగొట్టాలనే శత్రు దేశ కుట్రను మన సైనికులు భగ్నం చేశారని ఆయన గుర్తు చేశారు. పహల్గామ్‌లో అమాయకులైన టూరిస్టులను పొట్టన పెట్టుకున్నారని ఆ సందర్భంగా దేశం మొత్తం ఏకతాటిపై నిలిచి మేమంతా భారతీయులమని మమ్మల్ని కులమతాల పేరుతో ఎవరూ విడగొట్టలేరని ప్రపంచానికి చాటి చెప్పాం అని ఆయన గుర్తు చేశారు. మహబూబ్‌నగర్‌లో కూడా కొన్ని శక్తులు కులమతాల పేరుతో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నాయని, కానీ మహబూబ్ నగర్ ప్రజలు వాటిని తిప్పికొట్టి సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తున్నారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో మహబూబ్‌నగర్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్పి వెంకటేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అవేజ్, ఫయాజ్, అజ్మత్ అలి, గులాం జహీర్, షా ఫైసల్, ప్రముఖ న్యాయవాది భగవంతరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంత వాతావరణంలో

## పండుగలు జరుపుకోవాలి

**మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్**

**న్యూ గంజ్ వద్ద బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన**

బక్రీద్ పర్వదినం సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి న్యూగంజ్‌లోని ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముస్లిం సోదరులు సముదాయంగా ప్రార్థనలు నిర్వహిస్తున్న సందర్భంలో అక్కడ ఏర్పాటు చేసిన పోలీసు భద్రతా చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ – "బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. సమాజంలో శాంతి, సామరస్యం నిలుపుకోవడం అందరి బాధ్యత. ఈద్గా వద్ద భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నాం. ప్రతి ఒక్కరూ సామాజిక సమరసతతో పండుగను జరుపుకోవాలి." అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వకంగా ప్రవర్తించాలని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహబూబ్ నగర్ వెంకటేశ్వర్లు, సీఐలు, అప్పయ్య, శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ జానకి, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు

### ఇండ్లు ఇవ్వకుండా

## బీఆర్ఎస్ మోసం

- పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- హన్వాడ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేత



ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో జూన్ 7 ప్రభాతవార్త:**ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం హన్వాడ మండలంలోని వేపూరు, లింగన్న పల్లి, గొండ్యాల, కిష్టంపల్లి తాండా, ఎర్రగట్టు తాండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ఎమ్మెల్యేగారు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా పండుగకి అందరూ గృహప్రవేశం చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం హామీలను ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని పేదలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి గడపకు తప్పక అందిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తుందని, ఎస్‌సి, ఎస్‌టిలకు ఆరు లక్షల రూపాయలు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో మీకు నచ్చిన విధంగా మీరే ఇల్లు కట్టుకోవచ్చు అని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు బోనస్, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఆయన అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి రమేష్‌యాదవ్, హన్వాడ మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటాద్రి, అచ్చెన్న, రామకృష్ణ నాయకులు నవనీత, యాదిరెడ్డి, రఘు దాసరి, ఖాదర్ పాష, సుబ్బారెడ్డి, కృష్ణయ్య, జి.నర్సింహులు, జి.గోపాల్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, అంజిలయ్య, రవి, బాబు యాదవ్ , హుస్సేన్, నర్సింహారెడ్డి, కె.అనిల్, కె.వెంకటయ్య, కె.శేఖర్, కతల్, వెంకట్ రాములు, సురేష్ నాయక్, మండల తహశీల్దార్ కిష్ట్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

# పేదల సొంతింటి కళ నేరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

### - 550 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 7 ప్రభాతవార్త:** కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్ల టీఆర్ఎస్ పార్టీ పాలన చేపట్టి ప్రజలను, రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పేర్కొన్నారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తాడూరు మండల కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి 550 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మం జూరు పత్రాలను అందించారు. ఎంపీడీఓ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై స్వయంగా లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు అనేది ప్రతి మని షి కళ అని, ఆ కళను సాకారం చేయడమే ఇందిరమ్మ హౌసింగ్ పథక లక్ష్యమన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి, గృహ నిర్మాణానికి ఈ మంజూరు పత్రాలు అండగా ఉంటాయాన్నారు. ఇదే చైతన్యంతో నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఇల్లు అందించాలన్నదే మా సంకల్పమన్నారు. ప్రజల మద్దతుతో ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. పత్రాలు అందుకున్న లబ్ధిదారులు, తమ జీవితాల్లో ఇది ఓ మైలురాయిగా నిలుస్తుందని భావిస్తూ, ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా బక్రీద్

### -ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు



నమాజ్ చదువుతున్న ముస్లిం సోదరులు



ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 7 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్‌లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధల మధ్య శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డున గల ఈద్గా వద్ద ము స్లింలు ఈదుల్ అజహ ప్రత్యేక నమాజును నిర్వహించు కున్నారు. బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను జామీయా నిజామీయాకు చెందిన అలీం, జామియా మస్జీద్ ఖాతీబ్ హాఫీజ్ షాకీర్ సిద్ధిక్, హఫీజ్ మహబూబ్‌అలీలు వివరించారు. బక్రీద్ ముఖ్యతను ప్రవక్త ఇబ్రహీం అలైహి సలాం త్యాగ నిరతికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. ఖుర్బానీ స్థోమత కలిగిన ప్రతి ఒక్కరిపై ఖచ్చితంగా ఇవ్వాలని ఖురాన్ చెబుతుందన్నారు. 7 తులాల బంగారం, 52 తులాల వెండి లేదా డబ్బు కలిగిన వారు ఖచ్చితంగా ఖుర్బానీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇస్లాం ధర్మాన్ని ఆచరిస్తున్న వారు మత పెద్దలను నేరుగా సంప్రదించాలని, సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనాలని సూచించారు. మొబైల్ రంగం అందుబాటులోకి రావడంతో ప్రతి ఒక్కరు దీనిని అనుసరించడం వల్ల తప్పులు చేస్తున్నారని, అలాంటి వారిని అలా ఎప్పుడు క్షమించడన్నారు. ఖురాన్ హదీస్‌లను ఏళ్ల తరబడి అధ్యయనం చేసిన అలీమ్‌లు, మౌల్వీలను సంప్రదిస్తే వారు షరియత్‌కు అనుగుణంగా సమాధానం చెబుతారన్నారు. ఇస్లాం ధర్మం చూపిన మార్గాన్ని సన్మార్గంలో అనుసరించినప్పుడు అది దేవుడు చూపిన మార్గం అవుతుందన్నారు. త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ప్రతి ఒక్కరు సూక్షంగా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం హాఫీస్ మొహమ్మద్ అన్వర్ ఉల్ హక్ నక్ష్ బంది నిజామి ఈదుల్ అజహ నమాజ్ చదివించి ఖుద్బాను బోధించారు. అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాఖాన్ ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మైనార్టీ సోదరులు తదితరులు ఉన్నారు.

### మతసామరస్యానికి ప్రతీకగా

## పండుగలు నిర్వహించుకోవాలి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కల్వకుర్తి, జూన్ 17, ప్రభాతవార్త:**మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గంలోని మండలాల్లో, గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక నమాజ్ ఉద్-ఉల్-అజహా నమాజ్‌ను ఈద్గాలో చదివారు. కల్వకుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డిలు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ ప్రతిఒక్కరు కుల, మతబేదాలు లేకుండా శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకొని శాంతిని నెలకొల్పలాన్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని, ముస్లింసోదరులకు పండగకు ఎవ్వరుఎలాంటి ఇబ్బందులు కలిగించవద్ధని సూచించారు. ఈద్గాలు, మసీద్‌ల వద్ద ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తులు నిర్వహించి పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలుచేపట్టారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఉన్నారు.



ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ఎమ్మెల్యే

### స్థానిక సంస్థ ఎన్నికల్లో

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బాలానగర్, జూన్ 7 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలో శనివారం బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పార్టీ నాయకత్వాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గోపాల్ నాయక్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై అధికారులను నిలదీస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



పార్టీ నాయకత్వాన్ని సన్మానిస్తున్న దృశ్యం

## కొరటికల్‌లో పశుగ్రాసం దగ్ధం

**ఉప్పునుంతల, జూన్ 7 ప్రభాతవార్త :** మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి వ్యవసాయ పొలంలో పశువుల కోసం నిల్వ చేసుకున్న పశుగ్రాసం దగ్ధమైంది. శనివారం రవీందర్ రెడ్డి వ్యవసాయ పొలం అనుసరించి ఉన్న ఇతర పొలం రైతు తన పొలంలో ఉన్న పంట వ్యర్థాలను తగులబెడుతున్న సమయంలో దురదృష్టవశాత్తు నిప్పురవ్వలు ఎగిసిపడి ఐదు ఎకరాలకు సంబంధించిన పశు గ్రాసానికి అంటుకొని గడ్డి పూర్తిగా బుగ్గిపాలయ్యింది. తన పశువుల కోసం నిల్వ చేసుకున్న గడ్డి దగ్ధం కావడంతో ఆ రైతు తీవ్ర కన్నీటి పర్యంతమయ్యారు. వెంటనే అచ్చంపేట పట్టణంలోని ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. ఫైర్ స్టేషన్ నుంచి ఫైర్ ఇంజన్ వచ్చేవరకు పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ ఇంజన్ తో పరిసర ప్రాంతాలకు నిప్పురవ్వలు చెలరేకుండ మంటలు చల్లార్చారు.



పశుగ్రాసం వద్ద మంటలు ఆర్పుతున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది

## దుందుభి వాగులో పడి మహిళ మృతి

**బాలానగర్, జూన్ 7 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామ శివారులోని దుందుభి వాగులో పడి మహిళ మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్సై లెనిన్ వివరాల ప్రకారం గుండేడ్ గ్రామానికి చెందిన శంకరమ్మ(47) గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకుండా గ్రామంలో సంచరిస్తుంది. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లడంతో, కుటుంబ సభ్యులు గ్రామ నలుమూలల వెతికి, బంధువుల వద్ద ఆరా తీసిన ఆచూకీ లభించలేదు. శనివారం బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి గ్రామ శివారులో ఉన్న దుందుభి వాగులో శంకరమ్మ మృతదేహం కనిపించిందని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శంకరమ్మ మృతిపై ఎవరిపై అనుమానం లేదని, కుటుంబ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**ఆత్మకూర్ జూన్ 7, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఈద్గా వద్ద శనివారం రోజు ఈద్గా పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రత్యేకగా నిలిచే బక్రీద్ పండుగను ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ అన్నారు. శనివారం రోజు జరిగిన బక్రీద్ వేడుకలు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తరలివచ్చి ముస్లిం సోదరులను పేరుపేరునా పలకరిస్తూ అలింగణం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ,కాంగ్రెస్ నాయకులు మనివర్ధన్ రెడ్డి, అశోక్ ,తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

## వివాహ కార్యక్రమానికి హాజరైన మంత్రి

**వీపనగండ్ల, జూన్ 7, ప్రభాతవార్త;** మండల కేంద్రంలోని వివాహ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. శనివారం నాడు నల్లపోతుల శరత్ కుమార్ గాయత్రి వివాహ కార్యక్రమం వీపనగండ్ల గ్రామంలో జరిగింది. దీనికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ దాంపత్య జీవితాన్ని ఇద్దరూ సాఫీగా కొనసాగించా లని ఆకాంక్షిస్తూ అక్షింతలు వేసి వారికి దీవించారు. అదేవిధంగా గ్రామాలలో త్వరితగతిన ఇందిరమ్మ శంకుస్థాపనలకు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఇండ్లు లేనటువంటి పేదలు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించడం జరిగిందని వారికి జనాభా ప్రాతిపదిక పైన ఇల్లు కేటాయించడం జరుగుతుందని ఇండ్లు లేని పేదలకు ప్రతి ఒక్కరికి ఇండ్లు వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎవరు కూడా ఇబ్బందులకు గురి కావద్దని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వివాహ కార్యక్రమానికి మహేష్ నాయుడు, శివ నాయుడు, క్రాంతి కుమార్, తులసి నాయుడు, మునిగొండ గోపి, తదితర కార్యకర్తలు హాజరయ్యారు.



వివాహ కార్యక్రమానికి హాజరైన మంత్రి జూపల్లి

## ఎన్‌యంయంఎస్ స్కాలర్‌షిప్‌కి ఎంపిక

**ఉట్కూరు, జూన్ 7 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల పరిధిలోని నిడుగుర్తి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి యన్.భరత్ కుమార్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కాంబ్లె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి భరత్ కుమార్‌ను జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, జాజాపూర్ హైస్కూల్ హెడ్‌మాస్టర్ భారతి పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు. బడిబాటలో భాగంగా వారు శనివారం నిడుగుర్తి గ్రామంలో పర్యటించారు. ఈ స్కాలర్షిప్‌కి ఎంపికైన వారికి 9వ తరగతి నుండి ఇంటర్ వరకు 4సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ.12,000ను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని కష్టపడి చదివితే భవిష్యత్తులో గొప్పగా జీవించవచ్చని వారు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహ,ధనుంజయ, ఆంజనేయులు, రఘురామ్, సుజాత, రవికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

## సైక్లింగ్ అకాడమీలో ప్రవేశానికి ఎంపికలు

**మక్తల్‌టౌన్, జూన్7 ప్రభాతవార్త:** హైదరాబాదులోని సైక్లింగ్ అకాడమీలో ప్రవేశం కొరకు ఈనెల 10, 11వ తేదీలలో రాష్ట్ర స్థాయి ఎంపికలను నిర్వహిస్తున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. జూన్ 30, 2009 నుంచి 10 జులై, 2011 మధ్యన జన్మించిన క్రీడాకారులు ఈ ఎంపికలకు అర్హులని ఆయన తెలిపారు. అలాగే హైదరాబాదులోని స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగవ తరగతిలో ప్రవేశం కొరకు నిర్వహించే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ఎంపికలకు ఆసక్తి కల క్రీడాకారులకు మక్తల్ పట్టణంలో మెరుగైన శిక్షణ అందిస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 01 సెప్టెంబర్, 2016 నుంచి 30 ఆగస్టు, 2017 మధ్యలో జన్మించిన వారు తమను సెల్ : 7702713139లో సంప్రదించాలని ఆయన కోరారు.

# చదువును కొనకండి.. సర్కారు బడిలో చదివించండి

### ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు .. ఇంటింటి ప్రచారంలో హెచ్‌ఎం శ్రీనివాసులు

**ఉప్పునుంతల, జూన్ 7 ప్రభాతవార్త :** ప్రైవేటు పాఠశాలల్లో చదువులు కొనకండి ప్రభుత్వ బడులలో పిల్లలను చదివించండి అని నినాదంతో ఇంటింటికి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో నాణ్యమైన విద్యను అందించడం, 5 వ తరగతి గురుకుల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్ బోధనోపకరణాలతో అర్థవంతమైన కృత్యాధార బోధన, ఎఫ్ ఎల్ ఎన్ విధానంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం, కృత్రిమ మేధా ఆధారంగా విద్యాబోధన, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్ లు మధ్యాహ్న భోజన పథకం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలను మన అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. శనివారం నిర్వహించిన ఇంటింటి సర్వేలో 20 మంది విద్యార్థులను బాలుర పాఠశాలలో చేర్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు వివరించారు. సర్వేలో హెచ్‌ఎం శ్రీనివాసులతో పాటు ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగిత విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బాలుర పాఠశాల ఉపాధ్యాయులు

**వెల్టూర్‌లో......** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ముందస్తుగా ప్రొ॥ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్‌ఎం రవి శేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఉన్నత శిఖరాలకు అధిరోహించేందుకు సహకరించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవిశంకర్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసాను జమ చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, డి.బాల్ రెడ్డి

**అమరచింత, జూన్ 7, ప్రభాతవార్త ;** వానాకాలం సీజన్ రైతులకు ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో రైతు భరోసాను జమ చేయాలని వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, బాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని వాల్మీకి ప్రాంగణంలో రైతు సంఘం మండల రెండవ మహాసభలు నిర్వహించారు. ముందుగా రైతు సంఘం నాయకులు జెండా ఆవిష్కరణ వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మహాసభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, బాల్ రెడ్డి, చెరుకు రైతు సంఘం అధ్యక్షులు జిఎస్ గోపి, రైతు సంఘం జిల్లా కోశాధికారి, బి వెంకటేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతు భరోసాను వేస్తానని వాగ్దానం చేసిన అరకొరాగా రైతుల ఖాతాలలో జమ చేయడం విడురంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఎకరాకు 7500 ఇస్తానని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఎకరాకు 6000 ఇవ్వడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వానాకాలం పంటలు వేసుకునే రైతులకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని గత ప్రభుత్వం నకిలీ విత్తనాలు సరఫరా చేయడం వల్ల అనేకమంది రైతులు పంటలు ఎండిపోయి రైతులు నష్టాల్లో ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వ్యవసాయ శాఖ మంత్రి కేటాయించకపోవడం వల్ల వ్యవసాయ శాఖ పై నిర్లక్ష్యం ఉందని ఇప్పటికైనా వ్యవసాయ శాఖలు పటిష్టం పరచాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ధర కల్పించాలని అలాగే రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని రుణమాఫీ కానీ రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కరించాలని అనేక ఉద్యమాలు చేపడుతున్నామని వారు తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, మోహన్, మహేష్, మొగిలి, నాగరాజ్, శంకర్, అంజిరెడ్డి, రాజు చంద్ర నాయుడు శివ శ్రీను తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




మహాసభలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి

## కార్మిక హక్కుల సాధనకై నిరంతర ఉద్యమాలు: జిల్లా అధ్యక్షులు

**ఆత్మకూర్ జూన్ 7, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా కార్మిక హక్కుల సాధనకోసం టియుసిఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలను నిర్వహించేందుకుగాను టియుసిఐ ఎల్లప్పుడు అగ్రభాగాన నిలుస్తుందని ఆ కార్మిక శాఖ వనపర్తి జిల్లా అధ్యక్షులు పి అరుణ్ కుమార్ వెల్లడించారు. ఈమేరకు మండల కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలో టియుసిఐ జిల్లా మహాసభల గూడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు కనీస వేతనం కోసమై దశాబ్దాలుగా పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ అటు కార్మిక శాఖ అధికారులు గానీ ఇటు ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అండగా నిలవాల్సింది పోయి యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ కార్మికుల శ్రమను దోచుకునే విధంగా చట్టాలు పొందించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. అందులో భాగంగానే భవిష్యత్తులో కార్మిక హక్కుల కోసం పోరాటాలు ఉదృతం చేయాలని ఉద్దేశంతో ఈ నెల 11న అమరచింత పట్టణంలో జరగనున్న వనపర్తి జిల్లా టి యు సి ఐ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆత్మకూరు పట్టణంతోపాటుగా శనివారం రోజు మండలంలోని మూలమల్ల ఖానాపూర్ గ్రామాలలో గల బీడీ ఫ్యాక్టరీలలో కార్మికుల సమక్షంలో ఆయన గొడవ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి రాజు, పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




గోడపత్రిక విడుదల చేస్తున్న టి యు సి ఐ నాయకులు

## డయాలసిస్ కేంద్రానికి భూమి పూజ

**ఆత్మకూర్ జూన్ 7, ప్రభాతవార్త ;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆవరణలో డయాలసిస్ కేంద్రానికి శనివారం రోజు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ,తదితరులు భూమి పూజ నిర్వహించారు.. ఆత్మకూరు పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా డయాలసిస్ కేంద్రం లేకపోవడం చేత ఆత్మకూర్‌తో పాటుగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర వేయ ప్రయాసాల కూర్చి వనపర్తి జిల్లా కేంద్రం నుండి వైద్య సేవలు అందుకోవడం వల్ల ఆర్థికంగా చితికి పోతున్నామని విజ్ఞప్తి చేయడంతో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి తక్షణమే స్పందించి ఆత్మకూరు పట్టణంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చీరలు చేపట్టారని వారు తెలిపారు. అందులో భాగంగానే ప్రస్తుతం డయాలసిస్ కేంద్రం తాత్కాలిక సెంటర్ ఏర్పాటు చేసేందుకు భూమి పూజ నిర్వహిస్తున్నామని ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఏర్పాటులో భాగంగా శాశ్వత డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు శాసనసభ్యులు అన్ని చర్యలు తీసుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్, మణి వర్ధన్ రెడ్డి, గణేష్ ,నాగేష్, తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.



డయాలసిస్ కేంద్రానికి భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

## వానకాలం పంటలకు తీసుకోవాల్సిన యజమాన్య చర్యలు

### ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు అవగాహన కె.వి.కె మదనాపురం శాస్త్రవేత్తలు

**వీపనగండ్ల, జూన్7,ప్రభాతవార్త;** వానకాలం పంటలపై తీసుకోవాల్సిన యజమాని చర్యలు ,ప్రభుత్వ సబ్సిడీలు మొదలగు అంశాలపై భారత ప్రభుత్వం మే 29 నుండి జూన్ 12 వరకు "వికసిత్ కృషి సంకల్ప్ అబియాన్" అను కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. అని ఈ కార్యక్రమంలో భాగంగా, శనివారం నాడు మండలం గోవర్ధనగిరి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ అధికారులు, "వానాకాలం పంటలకు తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు", "ప్రభుత్వ సబ్సిడీలు" మొదలగు అంశాల గురించి రైతులకు వివరించారు. వివరించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన భారత వ్యవసాయ పరిశోధన మండలి నూనె గింజల పరిశోధనం శాస్త్రవేత్త జవహర్ భూమి ఆరోగ్యం గురించి,సమగ్ర వ్యవసాయం గురించి తెలియజేశారు. పచ్చి రొట్ట పంటలైన జీలుగ, జనుము వాడకం గురించి, వివిధ ఉద్యాన మరియు వ్యవసాయ పంట లలో చేయవల్సిన యాజమాన్య చర్యలను కెవికె ఖుషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త శ్రీ సురేష్ కుమార్ వివరించారు. మామిడి, వరి, ఆముదం, పల్లి మొదలైన పంటల సాగులో నూతన యాజమాన్య మెలుకువలు వివరించారు.వీపనగండ్ల క్లస్టర్ ఉద్యాన శాస్త్రవేత్త, శ్రీ కృష్ణ పామాయిల్ పంట యాజమాన్యం, వివిధ హార్టికల్చర్ రాయితీ పథకాల ను వివరించారు.వ్యవసాయ విస్తరణ అధికారి గారు వ్యవసాయ శాఖ సబ్సిడీల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వెలగొండ గోవర్ధనగిరి రైతులు హాజరు కావడం జరిగింది.



రైతులతో మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**ఉప్పునుంతల, జూన్ 7 ప్రభాతవార్త :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎంఎ గఫార్ ఆధ్వర్యంలో గ్రామం నుంచి భారీగా ర్యాలీగా వెళ్లారు. అనంతరం మర్రి పల్లి మార్గంలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని అభినందనలు జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్, బిఆర్ఎస్ మండల నాయకులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మర్రిపల్లి లో ముస్లిం సోదరులకు డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తుభూపాల్ రావు ప్రత్యేకంగా ముస్లిం సోదరులను అభినందిస్తూ వారికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని ముస్లిం సోదరులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా పెనిమిళ్ళ, వెల్టూరు గ్రామాల్లో ముస్లిం సోదరులకు వివిధ పార్టీల నాయకులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



మర్రిపల్లిలో ముస్లిం సోదరులతో డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు



ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

### కేంద్ర ప్రభుత్వం పథకాలు

## ప్రజలకి అందేలా చేయాలి

### మండల ఇన్చార్జి సామల నర్సింహులు



సమావేశంలో మాట్లాడుతున్న మండల ఇన్చార్జి

**జడ్చర్ల జూన్ 7 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని మండల ఇన్చార్జి సామల నర్సింహులు,మండల అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం జడ్చర్ల పట్టణంలోని కార్యాలయంలో మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కార్యకర్తలు చూడాలని మండల అధ్యక్షులు రామకృష్ణ తెలియజేశారు. ఈ నెలలో నరేంద్ర మోడీ పథకాలను భారత ప్రధానిగా 11 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామీణ ఇంటింటికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు కాశన్న జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు మహేందర్ నాయక్ సుధాకర్ లింగం యాదగిరి తదితరులు మండల సమావేశంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

### దొంగతనం చేసిన

## వ్యక్తి రెస్ట్ రిమాండ్‌కి తరలింపు

**ఖిల్లా గణపురం. జూన్ 7. ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటం పల్లి గ్రామంలో ఈనెల 5వ తేదీన దేవరశెట్టి వెంకటేష్ ఇంట్లో వెండి నగరతో పాటు మొక్కలు సూర్యునికి గురైనట్లు ఫిర్యాదు చేయడంతో ఎస్సై సురేష్ గౌడ్.. కేసు నమోదు చేశాడు. పోలీసులు విచారణ చేపట్టి అదే గ్రామానికి చెందిన చిలుక ఆంజనేయులు దొంగతనం చేసినట్లు నిర్ధారణ కావడంతో అతనిని శనివారం అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై సురేష్ గౌడ్ తెలిపారు.

## రైతుల మీద కేసులు ఎత్తివేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు

**మానవపాడు,జూన్ 7 ప్రభాతవార్త :** రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడలో ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన 12 మంది రైతులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం దారుణమని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శశికుమార్, నాగరాజు మధుసూదన్ గౌడ్, వెంకటేష్ సహదేవుడు, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

### శ్రీ తిమ్మప్ప స్వామి

## దేవాలయంలో భక్తుల సందడి



దేవాలయంలో దర్శించుకున్న భక్తులు

**మల్దకల్ ,జూన్7 , ప్రభాతవార్త ;** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ మ్మ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఏఇ సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గుండెపోటుతో రాజశేఖర్ రెడ్డి మృతి

**ఊట్కూరు, జూన్ 7 ప్రభాతవార్త :** ఊట్కూరు మండలం పరిధిలోని ఎడవల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి సోదరుడు రాజశేఖర్‌రెడ్డి ఉదయం గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న శాసనసభ్యులు ఆయన పార్థి దేహానికి మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా"వాకిటి శ్రీహరి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, విఘ్నేష్ రెడ్డి, ఆనంద్ గౌడ్, నాగరాజ్, రాజేందర్, నాగిరెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కల్పిస్తున్న ఉచిత వ సతులను వివరించారు. పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్, యూనిఫామ్స్, మ ధ్యాహ్న భోజనంతో పాటు రాగి జావా అందిస్తున్న సదుపాయాల గురిం చి తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను తల్లిదండ్రులకు, గ్రామస్తులకు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థం చేయించేందుకు అత్యాధునిక ఐఎఫ్‌పి ప్యానెల్ బోర్డుల ద్వారా డిజిటల్ పాఠాలు బోధించటం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. గత విద్యా సంవత్సరం పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించటంతో పాటు 10 మంది విద్యార్థులకు 500 కు పైగా మార్కులు సాధించటం జరిగిందని వివరించటం జరిగింది. చదువుతో పాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. గత విద్యా సంవత్సరం సైక్లింగ్‌లో, షూటింగ్ బాల్ గేమ్స్‌లో పాఠశాలకు చెందిన బాల, బాలికలు జాతీయ స్థాయిలో పాల్గొని బహుమతులు సాదించారని ఉపాధ్యాయులు మల్లేష్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఒక్క పైసా ఖర్చులేకుండా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈసందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మన్యం, రాజు, శ్రీనివాసులు, సురేష్, స్వరూప, స్నేహ పాఠశాల మాజీచైర్మన్ అయ్యన్న, విద్యార్థుల తల్లితండ్రులు వెంకటన్న, పుత్రసేన, బాబమ్మ, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పరికరాల గుర్తింపు శిబిరం

**నారాయణపేట, జూన్ 7 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దివ్యాంగుల కొరకు ఆలింకో వారి సౌజన్యంతో దివ్యాంగులకు చలన పరికరాలను నమోదు చేసుకోడానికి 100కి పైగా అప్లికేషన్లు నమోదు చేసుకోవడం జరిగింది. ఇలా పారదర్శకంగా వారి అవసరానుగుణంగా సదరం సర్టిఫికెట్ శాతం చూసి వైద్యులు పర్యవేక్షణలో నిర్వహించడంతో దివ్యాంగులు చాలా హర్షం వ్యక్తం చేశారు. దీనికి సహకరించి నారాయణ పేట్‌లో నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించిన ఎం.పి డికె అరుణకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలింకో బృందం, వికలాంగుల వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సాధికార శాఖ బృందం, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది.

7ఎంబిఎన్ఆర్ 14: దివ్యాంగుల కొరకు శిబిరం నిర్వహించిన దృశ్యం

## మృతుగి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, జూన్ 7 ప్రభాతవార్త :** మండలంలోని లత్తిపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లక్ష్మిపతి నాయక్ సోదరుడు చారగొండ మండలం గోకారం స్టేజి సమీపంలో గుర్తు తెలియని లారీ ఢీ కొనడంతో స్రరాం తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ స్వగ్రామానికి వెళ్లి పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు అంతటి శేఖర్ గౌడ్, ఎడ్ల జగన్, నరేష్ యాదవ్, ఎడ్ల మధు యాదవ్, రమేష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7ఎంబిఎన్ఆర్ 15: మృతిని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

## ఆర్టీసి యాత్ర ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు**

**నారాయణపేట టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :** వివిధ యాత్రా స్థలాలకు ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీతో నడిపించే బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఆర్టీసి మార్కెటింగ్ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్యాకేజీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి యానగుంది నుండి అరుణాచలం వరకు ప్రత్యేక రాయితీతో బస్సులు నడపడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉందని అన్నారు. యాత్రలకు సామూహికంగా వెళ్లే కుటుంబాలు, విద్యార్థినిలు, వివిధ సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి మార్కెట్ కమిటీ సభ్యులు హన్మంతు, ఎల్.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

7ఎంబిఎన్ఆర్ 19: యాత్ర ప్యాకేజీ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

## శేరుపల్లి(బి)లో ఉపాధ్యాయుల బడిబాట

**భూత్పూర్, జూన్ 7, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు శేరపల్లి(బి) గ్రామంలో శనివారం ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి ఇతర ఉపాధ్యాయులు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, సౌకర్యాల గురించి వివరించారు. ఉచిత యూనిపాంలు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తూ నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లల్ని చేర్పించాలని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులను కోరారు.

ఫోటో : 7బీపీఆర్005 : శేరుపల్లి(బి) బడిబాట నిర్వహిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**దేవరకద్ర, జూన్ 7 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో రెడ్‌క్రాస్ వారు రక్త నిల్వలు తక్కువ ఉన్నందువలన ప్రత్యేక రక్తదాన శిబిరం ఏర్పాటు శనివారం ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ నాయకులు సహకరించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్, మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్‌లు ఉమ్మిగారి వెంకటేష్, ఈశ్వర వీరప్పయ్య స్వామి గుడి మాజీ చైర్మన్ కొండ భాస్కర్ రెడ్డి, యువ నాయకులు యుగంధర్ రెడ్డి, చల్మారెడ్డి, రవితేజ యాదయ్య, భార్గవ్, వంశీ, నవీన్, ఆంజనేయులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పెద్దాపూర్‌లో విద్యుత్తు అంతరాయం

**వెల్దండ, జూన్ 7 ప్రభాతవార్త:** వెల్దండ నుండి పెద్దాపూర్‌కు సప్లై వచ్చే 33 కెవి పోలేపల్లి లైన్‌లో ఇంటర్‌పోల్స్ వేయడం జరుగుతుందని, అందువల్ల ఆదివారం ఉదయం10 గంటలనుండి మధ్యాహ్నం 12గంటల వరకు పెద్దాపూర్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఇన్‌చార్జి ఏఈ జానకిరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంధికి ఆరోగ్య పరీక్షలు

**భూత్పూర్, జూన్ 7, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంధికి పీహెచ్‌సీలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యులు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య నియమాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేఛ్చన్ ఇంచార్జి శివప్రసాద్, బాలస్వామి, చీపుర్ల శ్రీను ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## చిన్నారి కోసం ఆజాన్‌కు రక్తదానం

**పెబ్బేరు, జూన్ 7 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం చెందిన సమీర్ వనపర్తి జిల్లా బ్లడ్ బ్యాంకులో బ్లడ్ దొరకకపోవడంతో యువశక్తి ఫౌండేషన్ను ఆశ్రయించాడు. చిన్నారికి 15 రోజులకు ఒకసారి ఫౌండేషన్ ద్వారా రక్తం అందిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చిన యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు మానవత్వంతో స్పందించి 69వ సారి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు ఎటువంటి అపోహాలు పెట్టుకోకుండా రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కవితల మధు యువతకు పిలుపునిచ్చారు.

## భూత్పూర్‌లో యుమార్ట్ స్మార్ట్‌షాప్ ప్రారంభం నేడు

**భూత్పూర్, జూన్ 7, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఆదివారం యుమార్ట్ స్మార్ట్‌షాప్ ప్రారంభం కానుంది. ఈ యు మార్ట్ స్మార్ట్‌షాపును మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభిస్తారని బీఆర్ఎస్ పట్టణ నాయకుడు గడ్డం బీమస్వామి తెలిపారు. ప్రారంభోత్సవానికి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు ఇతర నాయకులు హాజరౌతారని బీమస్వామి తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్ సైనికుడికి సన్మానం

**మజీద్ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 7 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తూడుకుర్తి గ్రామానికి చెందిన సైనికుడు ముజీబ్ ఉర్ రెహమాన్ ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా విధులు నిర్వహించి ఇటీవల బక్రీద్ పండుగ కోసం సెలవుపై స్వగ్రామానికి వచ్చిన ఆయనను మస్జిద్ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం బక్రీద్ పండుగను పురస్కరించు కొని ఈద్గాలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం మస్జిద్ కమిటీతో పాటు గ్రామ మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టినట్లు మస్జిద్ కమిటీ బాధ్యులు మహమ్మద్ ఖాజా తెలిపారు. ఈ సందర్భంగా దేశం కోసం నిబద్ధతతో శత్రువు దేశంపై పోరాడి విజయం సాధించి స్వగ్రామానికి ఆపరేషన్ సింధూర్‌లో భాగస్వామి అయిన సైనికుడు ముజీబ్ ఉర్ రెహమాన్ రావడం మాకు ఎంతో గర్వంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల పెద్దలు, మజీద్ కమిటీ పెద్దలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



సైనికుడిని సన్మానిస్తున్న దృశ్యం

# ఊరూరా భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

## - ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెల్పిన పలు పార్టీల నాయకులు







ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు, శుభాకాంక్షలు తెల్పుతున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**భూత్పూర్, జూన్ 7, ప్రభాతవార్త :** ముస్లింలు ఎంతో పవిత్రంగా జరిపే బక్రీద్ పండుగ వేడుకలు శనివారం భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాలలో ముస్లింలు ఎంతో ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ఈద్గా వద్ద పట్టణ ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా వద్ద మైనార్టీ నాయకులు మొహ్మద్ సాధిక్, మొహ్మద్ ఆహ్మద్, మొహ్మద్ యాసిన్‌లతో పాటు ఇతర ముస్లిం సోదరులకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, బజారు పరుశురాం, గడ్డం యాదయ్య(జగన్), నర్సింహులు, గడ్డం శ్రీనివాసులు, బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపిపి సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచి సత్తూర్ నారాయణగౌడ్‌తో పాటు నాయకులు టి మురళీధర్ గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, గడ్డం యాదయ్య, గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం తిరుపతయ్యగౌడ్, గడ్డం రాములు తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

**మద్దిగట్లలో..** భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గా వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ముస్లింలకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

### దేవరకద్రలో భక్తిశ్రద్ధలతో ఈదుల్ జూహా ప్రార్థనలు

**దేవరకద్ర, జూన్ 7 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ఈద్గా వద్ద మండలంలోని మున్సిపాలిటీ కేంద్రంలోని ముస్లిం సోదరులు పాల్గొని బక్రీద్ పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో జరిగిన ఈదుల్ జూహా ప్రార్థనల్లో పాల్గొని తమ భక్తిని చాటారు. ప్రార్థన అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం స్మశాన వాటికకు వెళ్లి మృతి చెందిన కుటుంబ సభ్యుల సమాధుల వద్ద నివాళి అర్పించారు. ఆర్థికంగా అర్హులైన వారు ఖుర్బాని సమర్పించి నిరుపేదలకు పొట్లేలు మాంసాన్ని పంచి ఆనాటి త్యాగనిరతిని గుర్తు చేశారు. ఇదిలా ఉండగా ఈద్గా వద్ద పార్టీల కతీతంగా నాయకులు పాల్గొని ఈద్ శుభాకాంక్షలు శనివారం నాడు తెలిపి మత సామరస్యాన్ని చాటారు. నాయకులు తదితరులు పాల్గొని పండుగ ప్రత్యేక వంటకం సేమియాను సేవించి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు చిన్నారి పిల్లలతో పాటు పాల్గొన్నారు.

### ఘనంగా బక్రీద్ వేడుకలు

**బిజినపల్లి, జూన్ 7 ప్రభాతవార్త :** త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ వేడుకలను శనివారం అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు బక్రీద్ వేడుక సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు.

### కృష్ణ మండల కేంద్రంలో బక్రీద్ పర్వదిన వేడుకలు

**కృష్ణ, జూన్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఈద్గా దర్గా వద్ద బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పండుగ వేడుకలు శాంతియుతంగా, ఉత్సాహంగా జరుపుకున్నారు. శనివారం బక్రీద్ సందర్భంగా ముస్లింలతో ఈద్గాలు కళకళలాడాయి. మండల కేంద్రంలోని ఈద్గాలో వందలాది ముస్లింలు భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు అబ్దుల్ ఖాదర్ (కోఆప్షన్ మాజీ మెంబర్, బీఆర్ఎస్ పార్టీ) షేక్ సర్ఫరాజ్ (యువజన కాంగ్రెస్ అధ్యక్షులు - కృష్ణ మండలం), తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బక్రీద్ పర్వదినం మతసామరస్యం, ఐక్యత బలపరిచేలా ఉండాలని షేక్ సర్ఫరాజ్ అన్నారు. ఈ పండుగ వేడుకల్లో ముస్లిం సోదరులు, స్థానికులు, మండల నాయకులు పాల్గొన్నారు.

### త్యాగానికి ప్రతీక బక్రీద్

**మహబూబ్‌నగర్, జూన్ 7 ప్రభాతవార్త :** దైవభక్తికి త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు ఉదయాన్నే తమ ఈద్గాల వద్దకు వెళ్లి పవిత్ర కురాన్‌ను మత పెద్దలు పఠించారు. మండల కేంద్రంలోని మహమ్మదీయు, అహమ్మదీయు ముస్లిం సోదరులు తమ తమ ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలను చేశారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని అల్లాను వేడుకున్నట్లు మత పెద్దలు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నేతలు ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

### మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలి

**వెల్దండ, జూన్ 17 ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈద్గాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినం యొక్క ప్రత్యేక నమాజ్‌ను గావించారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద పలువురు రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుల, మత బేదాలు లేకుండా శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకొని శాంతిని నెలకొల్పలాన్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని, ముస్లిం సోదరులకు పండగకు ఎవ్వరు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ఈద్గాలు, మసీద్‌ల వద్ద పోలీసు బందోబస్తులు నిర్వహించి పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఎండి యాకూబ్, రహిమాన్ బాబా, రషీద్, సాదిక్, ఫరీద్, అలీమ్, సద్దాం, ఒలియోద్దీన్, జహంగీర్, అల్లాజీ, సుల్తాన్, కలీం, గౌస్, అంజాద్‌తో పాటు మైనార్టీ సోదరులు ఉన్నారు



బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



శుభాకాంక్షలు తెల్పుతున్న బీఆర్ఎస్ నాయకులు



బక్రీద్ వేడుకల్లో శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఈద్గా వద్ద ముస్లిం సోదరులు



బక్రీద్ వేడుకల్లో ఆలింగనం చేసుకుంటున్న సోదరులు

# ఘనంగా బక్రీద్ వేడుకలు

## ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసిన ముస్లింలు

**నర్వ, జూన్ 7 ప్రభాతవార్త :** బక్రీద్ పర్వదిన వేడుకలను శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాయికోడ్, లంకాల, సీపూర్, కల్వల పెద్ద కడుమూర్ తదితర గ్రామాల్లో ముస్లింలు కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్దకు చేరుకుని ఈదుల్ అజా ప్రత్యేక నమాజు చేశారు. అనంతరం భక్తిశ్రద్ధలతో బక్రీద్ నమాజ్ లు చేశారు. నర్వ, రాయికోడ్ జామియా మజీద్ లలో ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ప్రేమ, త్యాగం, సహనం, పరోపకారానికి ప్రతిరూపకంగా బక్రీద్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకమని పలువురు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుల, మతాలకతీతంగా పరమత సహనం పాటిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ప్రార్థనలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మజీద్ కమిటి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా నర్వ పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్వ జమా మజీద్ ప్రెసిడెంట్ సాహెబ్ హుస్సేన్, మత పెద్దలు ఖలీల్, రఫీ, జబ్బార్, ఖాజా మైనొద్దీన్, ఉస్మాన్, ఫయ్యాజ్, ఖాజా, ఖదీర్, అశ్వక్, మౌలాలి, ఇక్బాల్, ఫజల్, పెద్ద మౌలాలి, బాబుమియా తదితరులు పాల్గొన్నారు.



ఈద్గా వద్ద ముస్లిం సోదరులు

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఏఎస్పై

**నారాయణ పేట, జూన్ 7 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏఎస్పై ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్‌తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 05 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ ఏఎస్పై ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానాతో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలల్లో రాణించాలి

## జిల్లా క్రీడల అధికారి వెంకటేష్

**నారాయణపేట టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ అన్నారు. శనివారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నెల రోజులపాటు వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో మన నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటారని ప్రతినిత్యం విద్యార్థులు పిల్లలకు వేసవి శిక్షణ శిబిరానికి పంపిస్తే వాళ్ల క్రీడల్లో మంచి ప్రతిభను కనబరుస్తారని అన్నారు. నిజమైన ఆరోగ్యవంతులు క్రీడాకారులు లేని క్రీడా స్ఫూర్తిని చాటి నారాయణపేట జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రమేష్ పిడీలు రమణ సాయినాథ్ క్రీడాకారులు కనకప్పలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**నారాయణపేట టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంతో పాటు నారాయణపేట, దామరగిద్ద మండలంలోని ఆయా గ్రామాల్లో బక్రీద్ పండుగను వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ముస్లిం సోదరులు ఈద్గా దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామంలో ర్యాలీగా కులాలకు అతీతంగా ఒకరి ఒకరు కలుసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని ముస్లిం మత పెద్దలు యువకులు హాజీమలంగ్. యూసుఫ్, జమీరుద్దీన్, పీర్ మైనుద్దీన్, మౌలాలి, మైబు సలీం, సాజిద్, ఇస్మాల్ మత పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డా. నవదీప్ అశ్వినికి

## పతిష్టాత్మక ఎన్ఐఎఫ్ఏఏ అవార్డు

**మహబూబ్‌నగర్, జూన్ 7 ప్రభాతవార్త:** కాకతీయ మెడికల్ కాలేజ్‌కు చెందిన జూనియర్ డా. డా. నవదీప్ అశ్విని, మహబూబ్‌నగర్ జిల్లా వాసి. సమాజానికి అందిస్తున్న అపారమైన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక ఎన్ఐఎఫ్ఏఏ అవార్డుకు ఎంపికయ్యారు. స్వచ్ఛంద రక్తదానంలో యాక్టివ్‌గా పాల్గొంటూ, ఇప్పటివరకు 10 సార్లు రక్తదానం చేసి, రక్తదానంపై యువతలో అవగాహన పెంపొందించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారు. సామాజిక సేవే లక్ష్యంగా, రోగులకు సేవ చేయడంతో పాటు ఇతరులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములుగా మార్చడంలో డా. నవదీప్ ప్రాధాన్యతనందిస్తున్నారు. జూడ, ఐఎంఏ, రెడ్‌క్రాస్, మెడీ సర్కిల్ వంటి సంస్థల ద్వారా వైద్యులు, వైద్య విద్యార్థుల సంక్షేమం కోసం కార్యాచరణలో పాల్గొంటూ, ఓ మానవతావాది, మెడికల్ ఇన్‌ఫ్లుయెన్సర్‌గా గుర్తింపు పొందారు. సెప్టెంబర్ 20 నుండి 24 వరకు ఢిల్లీ కర్నాల్లో జరగబోయే వి.నీతితి అవార్డు ప్రదానోత్సవంలో దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, సామాజిక నాయకులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా డా. నవదీప్ అశ్విని మాట్లాడుతూ – "ఈ అవార్డు నాకు ఎంతో గౌరవంగా అనిపిస్తోంది. ఇది నన్ను మరింత బాధ్యతతో సేవా కార్యక్రమాల్లో నడిపే ప్రేరణగా నిలుస్తోంది. ముందుగా ఉన్న ప్రతి అవకాశాన్ని ప్రజల కోసం వినియోగించుకుంటాను" అని భావోద్వేగంగా తెలిపారు. డాక్టర్‌కు తోటి వైద్యులు, శ్రేయోభిలాషులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.



సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపించుకుంటున్న భక్తులు

## భక్తులతో కిటకిటలాడిన నాచగిరి క్షేత్రం

**-సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు జరిపించుకున్న భక్తులు**

**వర్గల్, జూన్ 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ్మాస్వామి క్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేసవి సెలవులు ముగియనుండడంతో జంట నగరాలతోపాటు వివిధప్రాంతాల నుండి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు 54 జంటలు, స్వామివారి నిత్య కళ్యాణాలు 9 జంటలు, స్వామివారి నిజాభిషేకాలు 9 జంటలు నిర్వహించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.విజయరామారావు తెలిపారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్‌లు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## ఆటపాటలతో అట్టహాసంగా బడిబాట కార్యక్రమం



బడిబాట నిర్వహిస్తున్న దృశ్యం

**దుబ్బాక, జూన్ 7, ప్రభాతవార్త:** బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం చిన్ననిజాంపేట గ్రామంలో హెచ్‌ఎం నీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఈవో అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆటపాటలతో ప్రచార కార్యక్రమాన్ని ఆట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎటిఎంల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలి

**కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్**

**సిద్దిపేట రూరల్, జూన్ 7,ప్రభాతవార్త :** ఏటీఎంల వద్ద రైతులు, సామాన్య ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకు అకౌంట్,ఏటీఎం పిన్ సమాచారం ఎవరికి ఇవ్వొద్దని ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాదగోని చక్రధర్‌గౌడ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత నెల 24న సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన రైతు పయ్యావుల ఎల్లయ్య వద్దు అమ్మిన డబ్బులను విత్ డ్రా చేసుకోవడానికి అక్కడే ఉన్న దొంగ రైతు దృష్టి మరల్చి ఏటీఎం కార్డు మార్చి ఇచ్చి రూ.1.46,000 విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. పోలీసుకు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ మేరకు రైతు ఎల్లయ్య తనకు జరిగిన మోసాన్ని వివరించారని తగిన సహాయం అందించడంతో పాటు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

## 123వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

**గుమ్మడిదల జూన్ 7(ప్రభాతవార్త) :** మండల పరిధిలోని ప్యారానగర్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా గ్రామస్తులు చేస్తున్న నిరవధిక దీక్షలు శనివారినికి 123వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా గ్రామ జేఏసీ సభ్యులు మాట్లాడుతూ.. అడవి తల్లి ముద్దు డంపింగ్ యార్డ్ వద్దు అంటూ నినాదాలు చేస్తూ దీక్షలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చని అడవి తల్లి ఒడిలో కంపుయార్డును ఏర్పాటు చేయడం పట్ల రైతు సంఘాలు, మహిళలు, ప్రజలు వద్దంటున్నారని గుర్తు చేశారు. కానీ డంపింగ్ యార్డ్ను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన మా రైతాంగం ఓపిక నశిస్తే పరిస్థితులు మరొకరకంగా ఉంటాయన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తొలగిస్తున్నట్లు ప్రకటన చేయకపోతే త్వరలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## పేదల మనిషి వేల్పుల బాలమల్లు

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్**



బాలమల్లు చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

**హుస్నాబాద్ టౌన్, జూన్ 8, ప్రభాతవార్త :** పేదల మనిషి వేల్పుల బాలమల్లు అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని అణభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో బాలమల్లు వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాలమల్లు కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో పేద కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండే తెలంగాణ సాయుధ పోరాటవీరులు, మహ్మదాపూర్ మృతులు అణభేరి ప్రభాకర్‌రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డిల పోరాట చరిత్రల స్పూర్తితో అప్పటి శాసనసభ్యులు దేశిని చిన్నమల్లయ్య, చాడ వెంకటరెడ్డిల ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై పార్టీలో చేరి దళిత హక్కుల పోరాట సమితి, వ్యవసాయ కార్మిక సంఘాలలో పని చేయడంతో పాటు గౌరవెల్లి ప్రాజెక్టు మంజూరు కోసం చాడ వెంకటరెడ్డితో ఉద్యమాలు నిర్వహించారని గుర్తుచేశారు. పేదల కోసం ప్రాణం పోయే వరకు జీవించిన గొప్ప వ్యక్తి మరణించడం బాధాకరమైన విషయమన్నారు. నేటి యువత బాలమల్లు ఆశయాల సాధనకు పాటుపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుదర్శనచారి, జనగాం రాజ్ కుమార్, గూడ పద్మ, కుమారస్వామి, కనుకస్వామి, జమున, బాలమల్లు కుమారుడు చంద్రశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం

**పాపన్నపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బిజెపి మండలాధ్యక్షుడు వడ్ల సంతోష్‌చారీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 11ఏళ్ల పాలన సందర్భంగా శనివారం కొత్తపల్లిలో కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాధాన్యాన్ని కార్యకర్తలకు వివరించారు. కేంద్రపథకాలను ప్రజలకు తెలిసేలా వివరించాలన్నారు. నాయకులు సుధాకర్, ఇమ్మాన్యుయెల్, చంద్రయ్య, బాగేశ్, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్ చారి

# మూడునెలల బియ్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి**



బియ్యాన్ని అందిస్తున్న టి.రాంమోహన్‌రెడ్డి

**దోమ. జూన్ 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న మూడునెలల బియ్యాన్ని అందరూ సద్వినియోగించుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం దోమ మండలకేంద్రములోని రేషన్‌షాప్‌లో గ్రామస్థులకు రేషన్‌బియ్యాన్ని అందజేశారు. ఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులో పేర్లు ఉన్న లబ్దిదారులకు ప్రతి నెల ఒక్కొక్కరికి6కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మూడునెలల బియ్యాన్ని వర్షాకాలం సందర్భముగా రేషన్‌షాప్‌లో ఒకేసారి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందించిన బియ్యాన్ని లబ్దిదారులందరూ చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు. పేదవారికి అందిస్తున్న సన్న బియ్యం నాణ్యతతో ఉన్నవి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దోమ మండల కేంద్రములోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు విజయ కుమార్‌రెడ్డి, బంగ్లయాదయ్యగౌడ్, దోమ మాజీ సర్పంచ్ మాలిరాంచంద్రారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, గిర్నిగౌస్, దోమ ఎస్ఐ ఆనంద్‌కుమార్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మున్నూరు వెంకట్‌రాములు, ముస్లింలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పిచ్చిమొక్కలను తొలగించాలి

**-పరిసరాల పరిశుభ్రత పాటించాలి**
**-కల్తీ కల్లును నివారించాలి**



మైతాబ్‌ఖాన్‌గూడలో ఇళ్ళ మధ్య పెరిగిన పిచ్చిమొక్కలు

**నవాబుపేట, జూన్ 7, ప్రభాతవార్త:** వర్షాకాలంలో తొలకరివర్షాలకు ఇళ్ళమధ్య విరివిగా పిచ్చిమొక్కలు పెరుగుతాయి. వాటిల్లో విషసర్పాలు పొంచి ఉండటానికి ఆస్కారం ఉంటుంది.గతంలో పిచ్చిమొక్కలను తొలగించే తరుణంలో పాము కాటుకుగురై వ్యక్తులు మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి. పచ్చటి పిచ్చిమొక్కల్లో అదే రంగులో ఉండే విషసర్పాలు ఉంటాయని, అవి అత్యంత విషపూరితమైనవని ఆయాగ్రామాలవారు తెలిపారు. ఈనేపథ్యంలోనే విధిగా పిచ్చిమొక్కలను తొలగించాలని వారు భావిస్తున్నారు. చిన్న పిల్లలు ఇళ్ళ మధ్యనే ఆడుకోవడం రివాజని పిచ్చిమొక్కలు లేకుండా చర్యలు తీసుకోవడం మంచిదని లేని పక్షంలో ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని వారన్నారు. పిచ్చిమొక్కలు తొలగించే సమయంలో కూడా తగినజాగ్రతలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నేరుగా చేతులతో కాకుండా పనిముట్లతో తొలగించాలని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల వద్ద, ఆలయ ప్రాంగణాల వద్ద, నీటి కుళాయి వద్ద, గ్రామాల్లో అంతర్గత రోడ్లకు ఇరువైపుల, ఖాళీస్థలాల్లో విరివిగా పిచ్చిమొక్కలు పెరుగుతాయని వాటిని త్వరగతిన తొలగించి ప్రమాదాలను నివారించాలని పరిశీలకులు సూచిస్తున్నారు. అదేవిధంగా పాడుపడిన ఇళ్ళల్లో కూడా విషసర్పాలు ఉండే ప్రమాదం కూడా ఉందని అలాంటి వాటిని కూడా తొలగించాల్సిన అవసరం ఉన్నదని భావిస్తున్నారు. అంటువ్యాధుల నివారణ చర్యలు తీసుకోవాలి వర్షాకాలంలో గ్రామాల్లో అంటువ్యాదులు ప్రబలే ప్రమాదం ఉంటుందని ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రతలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వర్షపు నీరు నిలిచి ఈగలకు, దోమలకు ఆవాసాలుగా మారి వాటి సంఖ్య పెరిగి ఇళ్ళలోకి చోరబడి ఆహారాన్ని కలుషితం చేయడం దీంతో డయేరియా లాంటి జబ్బుల పాలిట పడి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా ముందస్తుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నీరు నిలువకుండా చర్యలు తీసుకోవడం, బ్లీచింగ్ పౌదరు చల్లడం, తాగునీరు కలుషితం కాకుండా లీకేజీలను గుర్తించి చర్యలు తీసుకోడం లాంటి చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా మంచినీటి భాండాగారాలను ఎప్పటి కప్పుడు శుభ్రంచేయించాలి, మురుగునీటి కాల్వలను శుభ్రం చేయించాలి విధిగా బ్లీచింగ్ పౌదరు చల్లాలి. గ్రామాల్లో పాలకవర్గం లేకపోవడంతో పూర్తిగా ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ఈవిషయంలో కూడా సంబంధిత అధికారులు ముందస్తుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు.

# సామాజిక సమానత్వం ఎమ్మార్పిఎస్ ప్రధాన లక్ష్యం

**-రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పిఎస్ విస్తృతస్థాయి సమావేశం**
**-అంబేద్కర్ మిగిల్చిన ప్రతి సమస్యపై ఎమ్మార్పిఎస్ పోరాటం చేస్తుంది**
**-ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి రాగళ్ల ఉపేందర్‌మాదిగ**

**మొయినాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో పుట్టి దేశవ్యాప్తంగా ఉద్యమాలు పోరాటాలు నడిపించి, దళితుల్లో మాదిగ, మాదిగ ఉపకులాలకు సమాన వాటా దక్కాలని మూడు దశబ్దాలుగా ఉద్యమించి, ఎస్సీలో ప్రతి ఒక్కరికి వారి జనాభాదశ ప్రకారం వాటా దక్కాలని పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు చేసి చివరకు ఎస్సి, రిజర్వేషన్‌లలో సమాన వాటా తెచ్చింది ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద క్రిష్ణమాదిగ, ఎమ్మార్పిఎస్ అని రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి రాగళ్ల ఉపేందర్‌మాదిగ అన్నారు. శనివారం మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ రెవెన్యూలో ఎమ్మార్పిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు కొండిగారి మహేందర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహమాదిగ పర్యవేక్షణలో ఎంఎస్ఎస్ గార్డెన్‌లో ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఎమ్మార్పిఎస్ నాయకులు, పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్, ఎస్సీ, వర్గీకరణ కోసం ఉద్భవించినప్పటికీ, సమాజంలో, అంటరానితనం, పెత్తందారుల పై ఉద్యమించడమే కాకుండా, సమాజంలో అన్ని, ఎస్సి, ఎస్టి, బిసి కులాలకు, అదేవిధంగా అగ్రవర్ణాల్లో ఉన్న ప్రతి పేదవాడి పక్షాన, అల్పసంఖ్య కలిగిన ప్రతికులాన్ని ఇతర కులాలు ఇబ్బందులకు గురిచేసినా, వారి పక్షాన నిలబడి, కొట్లాడింది, ఎమ్మార్పిఎస్ అని గుర్తుచేశారు, నాడు వికలాంగుల, వితంతువుల పెన్షన్‌ల కొరకు అలుపెరగని పోరాటం మంద క్రిష్ణమాదిగ, ఎమ్మార్పిఎస్ చేసిందని, గుర్తుచేశారు. వాటి ఫలితం నేడు 2వేల పెన్షన్లు తీసుకుంటున్న ప్రతి రూపాయిపై ఎమ్మార్పిఎస్ పోరాట గుర్తులు చెదరని ముద్ర అన్నారు.ప్రస్తుతం ఎమ్మార్పిఎస్ ప్రధాన ఎజెండాగా, సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమా నతలను నిర్మూలించి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పిఎస్ ఆశయంగా ముందుకు సాగుతుం దన్నారు, సమాజ మద్దతుతో సుదీర్ఘకాలం పాటు ఉద్యమంనడిపి విజయం సాధించగా ఇక సమాజం లోని అన్నివర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధ తతో నిలబడుదాం అన్నారు. అంబేద్కర్ ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఎమ్మార్పిఎస్ మే 31న ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని తెలిపారు. దేశంలో ఎన్నో ఉద్యమాలు పుట్టుకొచ్చినప్పటికీ విజయాలు సాధించింది కొన్ని మాత్రమే అని ఎమ్మార్పిఎస్ ప్రతి ఉద్యమం విజయం సాధించిందన్నారు. కార్యాక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబుమాదిగ, క్యాశరం శంకర్ రావుమాదిగ, శ్యామలేటి గణేష్‌మాదిగ, కడిగళ్ళ ప్రవీణ్‌మాదిగ, బ్యాతల శివశంకర్‌మాదిగ, నాని, భూనుప్రసాద్‌మాదిగ, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సింగదాసరి నరేష్‌మాదిగ, రాజశేఖర్‌మాదిగ, ఆనంద్‌మాదిగ, తుడుం శ్రీనివాస్‌మాదిగ, కొండిగారి మహేందర్‌మాదిగ, రమేష్‌మాదిగ, నరసింహ మాదిగ, సుధాకర్‌మాదిగ, నర్సింగ్‌రావుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి శిక్షణకు సిద్ధమవుతున్న ఠాగూర్ పాఠశాల

**-ఠాగూర్ పాఠశాలలో ఎన్‌సిసి నిర్వహణకు అనుమతి**
**-తెలుగు రాష్ట్రాల డైరెక్టరేట్ నుండి ఉత్తర్వులు**

**షాద్‌నగర్, జూన్ 7, ప్రభాతవార్త:** షాద్‌నగర్ పట్టణంలోని ఠాగూర్ ఉన్నత పాఠశాల మరోఘనతను తనఖాతాలో వేసుకుంది. ఈ పాఠశాలలో ఎన్‌సిసికి అనుమతినిస్తూ సికింద్రాబాద్‌లోని ఎన్‌సిసి డైరెక్టరేట్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈవిద్యాసంవత్సరం నుండి దీనిని అమలు చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్‌కె రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చే నేషనల్ క్యాడెట్ అవకాశం పొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా మొదటి ప్రైవేటు పాఠశాల ఠాగూర్ అని పేర్కొన్నారు. ఈ ఏడాది 50మంది విద్యార్థులతో ఈ శిక్షణ ప్రారంభిస్తామని వివరించారు. భారత సాయుధ అంతర్భాగంగా ఉండే ఈ ఎన్‌సిసి శిక్షణ పొందిన విద్యార్థులకు వారి వారి స్థాయినిబట్టి ధృవపత్రాలు లభిస్తాయని, ఉద్యోగ అవకాశాల్లోనూ తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. మరోవైపు విద్యార్థులను దేశసేవ వైపు, సమాజ సేవ వైపు ఈ శిక్షణ నడిపిస్తుందని అన్నారు. ప్రభుత్వ అధికారులు చేసే ప్రతి ప్రయోజన కార్యక్రమానికి ఈ విద్యార్థుల భాగస్వామ్యం తప్పనిసరి అవుతుందని అన్నారు. ఈశిక్షణద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవడ డంతోపాటు త్రివిధ దళాలలో రిజర్వేషన్ కూడా ఉంటుందన్నారు. ఈ అవకాశం తమ పాఠశాలకు రావడంపట్ల ప్రిన్సిపల్ ఎన్.కె.రాజేంద్రప్రసాద్ సంతృప్తిని వ్యక్తంచేశారు. విద్యార్థులను క్రమశిక్షణగా ముందుకు నడపడంలో కీలకపాత్ర పోషిస్తామని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర రైతుల పట్ల శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-పెత్తందార్ల కోసం, ఎస్సి, ఎస్టిల భూములపై ప్రభుత్వం కన్నెర**
**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**మొయినాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే పేదలపై కన్నెరచేసి ఇష్టానుసారంగా వారిని ఇబ్బందులకు గురిచేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఆరోపించారు. రాష్ట్రంలో రైతులపట్ల కాంగ్రెస్‌ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. శనివారం మాజీమంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మొయినాబాద్ మున్సిపాలిటీలోని ఎన్కేపల్లి గ్రామంలో ఉన్న సర్వే నెం 180లో గత 99 ఎకరాల 14గుంటల భూమిని సాగుచేస్తున్న రైతులను పరామర్శించి, ప్రభుత్వం వారి భూములను కాజేయడానికి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్కేపల్లి రైతుల భూములను గోశాలకు కేటాయించడం సరైనది కాదని, 75ఏళ్ళనుండి కాంగ్రెస్ ఇందిరమ్మ ఇచ్చిన భూముల్లో వ్యవసాయం చేస్తే జీవనం సాగిస్తున్న రైతులపై కేసులు, వారిని పంట పొలాలు దున్నకుండా అడ్డుపడం సరైనది కాదని, పొద్దున లేస్తే ఏమి లేకున్నా ఇందిరమ్మ పేరుచెప్పి, పబ్బం గడిపే కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇచ్చిన భూములను ఎలా గుంజుకుంటారని ప్రశ్నించారు, రాష్ట్రంలో అసలు రైతులు కాంగ్రెస్ పేరు వింటేనే వణుకుతున్న పరిస్థితి నెలకొందన్నారు, నాడు లగచర్లలో, ఎస్టీబిడ్డలు భూములు అవసరం లేకున్నా, పెట్టుబడిదారీ పేర్లతో కాజేయాలని చూస్తే తిరగబడ్డారని, వారిపై మాభూములు మాకు కావాలంటే కేసులు, జైల్లో పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, నిన్న 40 మంది రైతులమీద గద్వాల్లో ఇష్టం వచ్చినట్లు లాఠీచార్జీచేసి, జైల్లో పెట్టారు, అవసరంలేకుండా భూములను ఆక్యుపైచేస్తూ, రైతుప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు, ఇందిరమ్మపేరు చెప్పి, పేదలకు భూములు పంచుతాం, రైతులకు ఎన్నో ఏళ్ళుగా ఉన్న భూములకు పట్టాలిస్తాం అని నమ్మబలికి ఇప్పుడు అధికారంలోకి వచ్చి అవసరం లేకున్నా, పేదలు సాగుచేస్తున్న భూములను గుంజుకుంటున్న దుస్థితి ఎన్కేపల్లి, మొయినాబాద్ మండలంలో చోటుచేసుకుందన్నారు, గోశాలలకు మున్సిపాలిటీలో విలువైన భూములను కట్టబెట్టాల్సిన అవసరం ఏముందన్నారు. కోకాపేట్‌లో వేల కోట్ల కోసం, గోశాలను ఎన్కేపల్లికి తరలిస్తామని అది ఎస్సీ, ఎస్టీ, బీసీలు సాగుచేస్తున్న భూములపై పోలీసులను కాపలాపెట్టి పొలం దున్నుతున్న రైతులను పోలీస్‌స్టేషన్‌లకు తరలించడం ఇది రాక్షసత్వం అని అన్నారు. ఎన్కేపల్లి రైతులకు అండగా బిఆర్ఎస్ ఉంటుందని, ఏ ఒక్కరు అధైర్యపడొద్దని అన్నారు. మీభూముల కోసం బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు, కార్యాక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు, ఎన్కెపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్‌లో తండ్రి చితికి తలకొర్వి పెడుతున్న కొడుకు రాజేష్

## ఆడుకునే వయసులో తండ్రికి తలకొర్వి

**తండ్రి మరణంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం**
**తమ్ముని మరణ వార్త విని కోమాలోకి అన్న**

**చిన్నశంకరంపేట, జూన్ 7,ప్రభాతవార్త:** ఆడుకునే పసి వయసు... అసలు మాటలు కూడా సరిగా రాని చిన్నారికి చిన్న వయసులో తీరని దుఖం.... అసలు తండ్రి చనిపోయాడు అనే నిజాన్ని కూడా అర్థం చేసుకోలేని వయసు వారిది... కాని తండ్రి మృతి ఆ చిన్నారులను తీరని దుఖంలోకి నెట్టేసింది. ఊహ తెలియని వయసులో పసికందు తండ్రి గుండెలపై ఆడుకునే కొడుకు అదే తండ్రికి దహన సంస్కారాలు చేస్తుంటే... ఆ తల్లి పడే బాధ వర్ణనాతీతం... వివరాల్లోకి వెళితే....మండల పరిధి ఎస్.కొండాపూర్ గ్రామానికి చెందిన శోభన్‌బాబు(35), వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య స్వప్న, కూతురు వెన్నెల, నవ్యశ్రీ, కుమారుడు రాజేష్‌తో కుటుంబం వారికి ఉన్నంతలో జీవిస్తున్నారు. కాగా విధి వక్రించడంతో కొన్నిరోజుల క్రితంనుండి శోభన్‌బాబుకు అనారోగ్యంతో బాధపడుతూ మెదక్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నాడు. శోభన్ బాబుకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్‌లు రక్త సంబంధిత వ్యాధి వచ్చిందని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం భాగ్యనగరానికి వెళ్లాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రిలో రూ. 8 లక్షలకుపైగా వెచ్చించి వైద్యం చేయించినప్పటికి ఫలితం లేకపోయింది. శనివారం భాగ్యనగరంలోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శోభన్‌బాబు మృతి చెందాడు. తమ్ముడి మరణవార్త విన్న అన్న రాజు సైతం కోమాలోకి వెళ్లాడు. అతను ప్రస్తుతం అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నాడు. అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి ఆటలాడుకునే రాజేష్ తండ్రికి దహన సంస్కారాలు చేశాడు. ఉదయం లేచి డాడీ ఎక్కడా అని అడిగితే ఏం చెప్పాలని శోభన్‌బాబు భార్య రోధిస్తున్న తీరు అక్కడున్నవారిని కలిచివేసింది. గ్రామంలో అందరితో కలిసిమెలసి ఉండేవాడని, అతడు లేడంటే నమ్మలేకపోతున్నామని మిత్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పంచాయతీ వార్డులను యధాతథంగా మున్సిపల్ వార్డులుచేయాలి



మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

**గుమ్మడిదల జూన్ 7(ప్రభాతవార్త) :** నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపాలిటీలో పాత పంచాయతీ వార్డులను యదాతథంగా కొనసాగించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ పాత గ్రామ పంచాయతిలో ఉన్న వార్డులనే ప్రస్తుత మున్సిపాల్ వార్డులగా మార్పు చేయగలరాని గుమ్మడిదల మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులున్నట్లు ప్రభుత్వం పత్రిక ప్రకటన ద్వారా ప్రచురించిన విషయం తెలిసిందేనన్నారు. పాత గుమ్మడిదల గ్రామ పంచాయతిలో 14 వార్డులగా వుండేది అవే వార్డులను ప్రస్తుత మున్సిపాలిటీ 7 వార్డులగా మారిస్తే ప్రజలకు ఇబ్బంది వుండదు. గుమ్మడిదల మండలంలో మున్సిపాలిటీగా మారిన ప్రతి గ్రామంలో పాత గ్రామ పంచాయతిలో ఉన్న వార్డులనే ప్రస్తుత మున్సిపాల్ వార్డులగా మార్పు చేస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలిపారు.పాత పద్ధతిలో ఓటు వేయడానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి పాత గ్రామపంచాయితి చెందిన వార్డులను ప్రస్తుత మున్సిపల్ వార్డులుగా ఆ గ్రామంలో వరస క్రమంలో వచ్చే విధంగా మార్పు చేయాలని కోరినట్లు తెలిపారు. ఏ గ్రామంలో ఉన్న ఓటరు అదే గ్రామంలో ఓటు వేసే విధంగా మరొక గ్రామానికి మార్పు చేయకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, పడమటి మహిపాల్ రెడ్డి, బాలు గౌడ్, సాయి, భాస్కర్ గౌడ్, కిరణ్ కుమార్ రెడ్డి, వీరస్వామి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## నాగసాన్‌పల్లిలో బడిబాట కార్యక్రమం

**మండల విద్యాధికారి చంద్రప్ప**

**కోట్‌పల్లి, జూన్ 7, ప్రభాతవార్త:** అందరూ చదవాలి అందరూ ఎదగాలని మండల విద్యాధికారి చంద్రప్ప అన్నారు. శనివారం కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి గ్రామంలో బాడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాటాడుతూ, బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠ శాలలో డిజిటల్ టివి ద్వారా విద్యార్థులకు విద్యాబోధన ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వపాఠశాలలో సహజసిద్ధమైన వాతావరణం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్‌బుక్స్, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, సైన్స్ ప్రయోగశాల, గ్రంథాలయం, కంప్యూటర్‌ల్యాబ్ సౌకర్యం అన్నివసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించడం జరుగుతుందన్నారు. అమ్మాయిలకు కరాటే క్లాసులు, కెరియర్ గైడెన్స్, విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం, విజ్ఞాన యాత్రలు, క్షేత్రపర్యటన కల్పించడం జరుగుతుంద న్నారు. విద్యాపరంగా 100 శాతం నమోదును చేస్తామన్నారు. విద్యా ర్థులు తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వపాఠశాలలో విశాలమైన తరగతి గదిలో ప్రశాంత వాతావరణంలో విద్యాబోధన వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకతతోపాటు వ్యక్తిగతశ్రద్ధ మనోవికాసాభివృద్ధి వంటివి, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేవిధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ పల్లవి, ఓగులా పూర్ ప్రధానోపాధ్యాయురాలు గీత, నిర్మల, కృష్ణారెడ్డి, బార్వాద్ కోట్ పల్లి ఉపాధ్యాయులు మల్లేశం, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

**దోమ, జూన్ 7 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో అన్నివసతులు, నాణ్యమైన విద్యను అందిస్తు న్నందున తల్లితండ్రులందరు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని దోమ ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమము నిర్వహించారు. ప్రభుత్వపాఠశాలో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుపడం జరుగుతుందని పట్టుదల ఉన్న విద్యార్థులు చక్కగా చదువుకునే అవకాశం ఉందని అన్నారు. మధ్యాహ్న భోజనం, ఆటపాటలు, సైన్స్‌ల్యాబ్, పుస్తకనిలయం అన్నిరకాల వసతులు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమములో ఉపాధ్యాయులు వేణుగోపాల్, మల్లేశం, నజిరుద్దీన్, వెంకటయ్య, నరేందర్‌రెడ్డి, వెంకటయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ

**జిల్లేడు చౌదరి గూడెం, జూన్ 7, ప్రభాతవార్త:** జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉదయం ముస్లింలు ఈద్గా, మజీద్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా పార్టీలనాయకులు, యువకులు, గ్రామపెద్దలు ముస్లింలకు బక్రీద్‌పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.